క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

న్యూశాయంపేట : మహబూబాబాద్ జిల్లా పరిధిలోని తొర్రూరు (జీ–1), డోర్నకల్ (జీ–1) మైనార్టీ గురుకులాల్లో ఖాళీగా ఉన్న ఔట్ సోర్సింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సనా సెక్యూరిటీ, ఔట్‌సోరి ్సంగ్ బాధ్యుడు మహ్మద్ హుస్సేన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తొర్రూర్ బాలికల గురుకులంలో టీజీటీ–సైన్స్ (1), డోర్నకల్ బాలికల గురుకులంలో పీజీటీ ఇంగ్లిష్ (1), పీజీటీ–మాథ్స్(1) ఉద్యోగాలకు ఎంఏ బీఎడ్, ఎమ్మెస్సీ బీఎడ్ అర్హత గల మహిళా అభ్యర్థులు ఈనెల 26 తేదీలోగా తమ దరఖాస్తులు అంద జేయాలన్నారు. వివరాలకు 9052174603 నం బర్‌లో సంప్రదించాలన్నారు.

గోరింటాకు సంబురం



తొర్రూరు : పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రా ల్లో రెడ్ కలర్స్ డే పేరిట గురువారం గోరిం టాకు సంబురాలు నిర్వహించారు. డివిజన్ కేం ద్రంలోని ఎరుకల వాడలో గల అంగన్‌వాడీ కేంద్రంలో ఏసీడీపీఓ విజయలక్ష్మి, సిబ్బంది పాటలు పాడుతూ ఒకరి చేతికి ఒకరు గోరిం టాకు పెట్టుకున్నారు.సూపర్‌వైజర్ శ్రీదేవి, అం గన్‌వాడీ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

జయప్రదం చేయండి



మహబూబాబాద్ అర్బన్ : రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 23వ తేదీన తలపెట్టిన విద్యా సంస్థల బం ద్‌ను జయప్రదం చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోనగిరి మధు, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి పట్ల మధు, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మేక వెంకటేష్ పిలుపు నిచ్చారు. జిల్లా కేంద్రంలోని భట్టు అంజయ్య భవన్‌లో ఐక్య విద్యార్థి సంఘాల సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యారంగంలో నెల కొన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. పాఠశాలల్లో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు గుండ్ల రాకేష్, మహేష్, విజయ్, వీరేందర్ పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటించాలి



మరిపెడ : పరిసరాల శుభ్రతతో పాటు వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని పీడీఎం స్వామి కుమార్ అన్నారు. గురువారం మండలంలోని గుండెపుడిలో జనవికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు.హెచ్‌ఈఓ కృష్ణ, సూపర్‌వైజర్ లక్ష్మీకుమార్, ఏఎస్‌ఎంలు లలిత, హారీష, జనవికాస స్వచ్ఛంద సంస్థ సెం టర్ మేనేజర్ గందసరి ఉపేంద్ర, ఆశ కార్యకర్త లు విజయలక్ష్మి, ఇంద్రజ పాల్గొన్నారు.

జయపురంలో వైద్యశిబిరం

నర్సింహులపేట : మండలంలోని జయపురం గ్రామంలో జన వికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వ ర్యంలో గురువారం తొర్రూర్ మెడికేర్ అస్పత్రి వైద్యుల సహకారంతో ఉచిత వైద్యశిబిరం నిర్వ హించారు. మెడికేర్ ఆస్పత్రి వైద్యుడు నరేష్ ఆధ్వర్యంలో 120 మందికి బీపీ, షుగర్, రక్త పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. బాలవికాస ప్రతినిధులు కందునూరి సుకన్య, గుగ్గిళ్ల స్వర్ణలత, కిరణ్, రాము, వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, విజయ తదితరులు పాల్గొన్నారు.

‘విలేకరుల ముసుగులో అక్రమ వసూళ్లు’

గంగారం : విలేకరుల ముసుగులో అక్రమ వసూళ్లకు పాల్పడుతూ.. తప్పుడు మెసేజ్‌లు పంపిస్తూ సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రె స్ పార్టీ గంగారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరబోయిన మొగిళి గురువారం ఒక ప్రక టనలో డిమాండ్ చేశారు. తమకు మాముళ్లు ఇస్తేనే సరే లేదంటే ప్రజలకు తప్పుడు మేసేజ్ లు వెళ్తాయని అధికారులను బెదిరిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సకాలంలో యూరియా అందించినప్పటికి ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని విమర్శించారు.

చర్య తీసుకోవాలి

బయ్యారం : మండలంలోని నామాలపాడు ఏకలవ్య మోడల్ స్కూల్‌లో పనిచేస్తున్న ఓ ఉపాధ్యాయుడు విద్యార్థినులతో అసభ్యకరం గా ప్రవర్తిస్తున్నాడని ఎల్‌హెచ్‌పీఎస్ నాయకు లు ఆరోపించారు. సంబంధిత ఉపాధ్యాయు డిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం పాఠశాల వద్ద వారు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్ మాట్లాడుతూ.. గిరిజన విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న టీచర్‌కు ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, హౌస్ మాస్టర్‌లు సహకరించడం సరికాదన్నారు. ఈ విషయంపై పూర్తిస్థాయిలో విచారణ నిర్వహించి చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. జిల్లా, మండల అధ్యక్షులు రమేశ్ నాయక్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

గూడు చెదిరిన ‘అంగన్‌వాడీ’

టీచర్ ఇంట్లోనే సామగ్రి భద్రం

- పాఠశాలలో గదిఖాళీ చేయించిన వైనం
- పాత బిల్డింగ్‌కు వెళ్లే దారి ఆక్రమణ



అంగన్‌వాడీ టీచర్ ఇంట్లో భద్రపర్చిన కేంద్రం సామగ్రి



పిచ్చిమొక్కల్లో పడేసిన అంగన్‌వాడీ కేంద్రం బోర్డు

కొత్తగూడ : ఐదేళ్లుగా అంగన్‌వాడీలో హాయిగా చదువుకుంటున్న చిన్నారులు, సమయానికి పౌష్టి కాహారం తీసుకుంటున్న గర్భిణులు, బాలింతలకు ఒక్కసారిగా గూడు చెదిరింది. అంగన్‌వాడీ బోర్డు పిచ్చి మొక్కల్లో దర్శనమిస్తోంది. ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో అంగన్‌వాడీ టీచర్ అయోమ యంలో పడింది. కొత్తగూడ–2 అంగన్‌వాడీ కేంద్రా నికి అంగడి సెంటర్‌లో భవనం ఉంది. గతంలో పనిచేసిన అంగన్‌వాడీ టీచర్ గ్రామం నుంచి వెళ్లిపో వడంతో నాలుగేళ్లుగా కార్యకర్త లేకుండానే ఆయా సహకారంలో కేంద్రం సాగింది. భవనం మూలన ఉండటం రాత్రిళ్లు అక్కడ అసాంఘిక కార్యక్రమాలు మొదలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న అప్పటి కలెక్టర్ వీపీ గౌతమ్ కర్నెగండిలో పనిచే స్తున్న అంగన్‌వాడీ టీచర్ కంగాల స్వరూపను బదిలీ చేసి, కేంద్రం నిర్వాహణను మండల కేంద్రం లోని ప్రాథమికోన్నత పాఠశాలలో చేపట్టే విధంగా ఆదేశించారు. అప్పటి నుంచి పాఠశాలలోని ఓ గదిలో అంగన్‌వాడీ చిన్నారులు చదువుకోవడం, గర్భిణులు పౌష్టికాహారం తీసుకుంటున్నారు. పాత శాల మూతపడడంతో పాత అంగన్‌వాడీ భవ నానికి వెళ్లే దారి అక్రమణకు గురైంది. ఈవిద్యా సం వత్సరం ప్రాథమికోన్నత పాఠశాల అప్‌గ్రేడ్ అయిం ది. దీంతో విద్యార్థులకు గదులు సరిపోవడం లేదని అంగన్‌వాడీ కేంద్రం గదిని ఖాళీ చేయాలని ఒత్తిడి మొదలైంది. పాత బిల్డింగ్‌కు పోలేక, పాఠశాలలో ఉండలేని పరిస్థితి నెలకొంది. దీంతో మూడ్రోజుల క్రితం అంగన్‌వాడీ టీచర్ కేంద్రంలోని సామగ్రిని తన ఇంట్లో భద్రపరిచారు. అక్కడే విద్యార్థులకు చదువు, గర్భిణులకు పౌష్టికాహారం అందిస్తున్నారు. ఎలాంటి రక్షణ లేకుండా పాఠశాల నిర్వహిస్తే చిన్నా రులకు ఏమైనా జరిగితే ఇబ్బంది అవుతుందని అం గన్‌వాడీ కార్యకర్త ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

భయమేస్తోంది



చిన్నారులకు ప్రీ ప్రైమరీ విద్య, పౌష్టికాహారం అందిం చాలంటే భయం వేస్తోంది. ఇంటి వద్ద నిర్వహించడం వల్ల చిన్నారులకు ఏమైనా అయితే నన్ను బాధ్యు రాలిని చేస్తారు. వెంటనే భవనం కేటాయించాలి. పాత భవన స్థానంలో కొత్త భవనం నిర్మాణం చేపడతారో లేక మరమ్మతులు చేసి వసతులు కల్పిస్తారో వెంటనే చేయాలి.

– కంగాల స్వరూప,అంగన్‌వాడీ టీచర్

ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చాం..



అంగన్‌వాడీ విషయాన్ని ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చాం. పాత భవనానికి వెళ్లే దారి దురాక్రమణ విషయం ఫిర్యాదు చేశాం. భవనం శిథిలావస్థలో ఉంది, దానికి మరమ్మతులు చేయడ మా! ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లోకి మార్చ డమో చేసే వరకు కార్యకర్త ఇంట్లో నిర్వహించాలని కోరాం.

– రామలక్ష్మి, సూపర్‌వైజర్

పేదలకు వరం సీఎంఆర్‌ఎఫ్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మురళీనాయక్, చిత్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు

- ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్

మహబూబాబాద్ రూరల్ : పేదల అభివృద్ధికి రేవం త్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్ అన్నారు. గురువారం మానుకోట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీ నాయక్ మాట్లాడుతూ.. ప్రజా పాలనలో రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అం దుతాయని తెలిపారు. పదేళ్ల బీఆర్‌ఎస్ హయాంలో కేవలం కల్వకుంట్ల కుటుంబం తప్ప మరెవ్వరూ కూడా బాగుపడలేదని విమర్శించారు. ఆర్థికంగా వెనకబడిన వర్గాలకు, వైద్య చికిత్సల కోసం లేదా అత్యవసర సమయంలో ఆర్థికసాయం అవసరమైన సందర్భాల్లో సీఎం సహాయ నిధి ఆసరాగా నిలుస్తోందని పేర్కొన్నారు. సీఎం సహాయనిధి పథకం కేవలం ఆర్థికసాయం మాత్రమే కాకుండా సంక్షోభ సమయాల్లో ప్రజలకు ఆశాకిర ణంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మిట్టకంటి రాంరెడ్డి, గుగులోత్ దస్రు నాయక్, కురె ల్లి సతీష్, చిట్టెం వెంకన్న, అల్లం నాగేశ్వరరావు, ఎం డీ ఖలీల్, బోడ రవి, సల్వాది దిలీప్, పోతురాజు రాజు, గార్లపాటి సాయితేజ, అజ్మీరా సురేష్, శం తన్ రామరాజు, అంబటి మహేందర్ రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

‘స్థానిక’ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ సత్తా చాటాలి

- మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్



సమావేశంలో మాట్లాడుతున్న రెడ్యా నాయక్

మరిపెడ : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్య ర్థులను గెలిపించి సత్తా చాటాలని ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్ అన్నారు. మరిపెడ లోని భార్గవ ఫంక్షన్ హాల్‌లో మరిపెడ, చిన్నగూ డూరు మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమా వేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాయమాటలు చెప్పి గద్దెనెక్కారని అన్నారు. ప్రస్తుతం వారి అబద్ధపు మాటలు నమ్మ కుండా ప్రతి కార్యకర్త పనిచేసి సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ, జెడ్పీటీసీలను అత్యధికంగా గెలిపించు కోవాలని ఆయన సూచించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపుడి నవీన్, బీఆర్‌ఎస్ యువజన నాయకుడు డీఎస్ రవిచంద్ర, రామ డుగు అచ్చుతరావు, సయ్యద్ లతీఫ్, తాళ్లపల్లి శ్రీనావాస్, కాలు నాయక్, శాస్త్రి, మహేందర్‌రెడ్డి, పరశురాములు, బాలాజీ, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు న్యాయం చేయాలి



ఎమ్మెల్యే మురళీనాయక్‌కు సమస్యను వివరిస్తున్న అజయ్‌సారథిరెడ్డి, చిరువ్యాపారులు

మహబూబాబాద్ /మహబూబాబాద్ రూరల్ : చిరు వ్యాపారులకు న్యాయం చేయాలని, వారికి మోడల్ మార్కెట్‌లో అవకాశం కల్పించాలని సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ మాజీ లీడర్ బి.అజయ్ సారథిరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మోడల్ మార్కెట్ ఎదుట ఎమ్మెల్యే మురళీనాయక్‌కు వినతిపత్రం అం దజేశారు. ఈసందర్భంగా అజయ్ సారథి రెడ్డి మాట్లాడుతూ.. ఇందిరా సెంటర్‌లో మున్సిపల్ ఆధ్వర్యంలో గుమ్టీలు ఏర్పాటు చేసి తొలగిం చారని, దీంతో చిరు వ్యాపారులు ఉపాధి కోల్పో యారని ఆవేదన వ్యక్తం చేశారు. నాయకులు పెరుగు కుమార్, నవీన్, వెంకన్న, రవి, రవీందర్, గీసగాని కుమార్, కవిత, యాకూబ్‌పాషా, భద్రయ్య, సత్తెమ్మ, రహీం, రఫి పాల్గొన్నారు.

నేరాల నియంత్రణే పోలీసుల ధ్యేయం



పోలీసులకు సీపీఓ నియామక పత్రాలు అందజేసిన టౌన్ సీఐ మహేందర్ రెడ్డి

మహబూబాబాద్ రూరల్ : నేరాల నియంత్రణే పోలీసుల ధ్యేయమని టౌన్ సీఐ గట్ల మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కాలనీల్లో కాలనీ పోలీసు అధికారులను (సీపీఓ) నియమించినట్లు గురు వారం ఆయన తెలిపారు. కాలనీ పోలీస్ ఆఫీసర్ తమ విధుల్లో భాగంగా వారికి కేటాయించిన ప్రతీ కాలనీ సమాచారం సేకరించడం, కాలనీవాసుల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాల న్నారు. అనంతరం సిబ్బందికి కేటాయించిన కాలనీ పోలీస్ ఆఫీసర్ పత్రాలను అందజేశారు. టౌన్ ఎస్సైలు ప్రశాంత్, శివ, వెంకటేశ్వర్లు, సూరయ్య, అశోక్, మౌనిక పాల్గొన్నారు.

ఊరంతా వనంబాట

పెద్దవంగర : వరుణుడి కరుణించాలని అనాదిగా వస్తున్నా ఆచారంతో గురువారం మండలంలోని బొమ్మకల్లు గ్రామస్తులు వనభోజనానికి వెళ్లారు. వనదేవతలకు ప్రత్యేక పూజలు చేసి వంటలు చేసు కుని రోజంతా ఆనందంగా గడిపారు. వరుణుడు కరుణిస్తాడనే నమ్మకంతో ప్రజలు ఈ ఆచారాన్ని ఆచరిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

వర్షాలు కురవాలని వనభోజనాలు



చిన్నగూడూరు : వర్షాలు సమృద్ధిగా కురిసి, పం టలు బాగా పండాలని ఆషాఢంలో వనభోజనాలు వెళ్లడం ఆనవాయితీ. మండలంలోని ఉగ్గంపల్లి గ్రామానికి చెందిన గౌడ కులస్తులు గురువారం వన భోజనాలకు వెళ్లారు. చెట్ల కింద వంటలు చేసుకొని వనదేవతకు నైవేద్యం సమర్పించారు. అనంతరం వనభోజనాలు చేసి ఆనందంగా గడిపారు.

జల్సాలకు అలవాటు పడి..

విద్యార్థిపై దాడి చేసిన నిందితుల అరెస్ట్



అరెస్ట్ వివరాలు వెల్లడిస్తున్న గూడూరు సీఐ సూర్యప్రకాశ్, పక్కన ఎస్సై

కొత్తగూడ : మండల కేంద్రంలోని సెల్ఫ్ మేనేజ్ మెంట్ హాస్టల్ (ఎస్‌ఎంహెచ్) ఎదుట నిల్చున్న విద్యార్థిపై దాడి చేసిన ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు గూడూరు సీఐ సూర్య ప్రకాశ్ తెలిపారు. వీరు జల్సాల కోసం సునీల్‌పై దాడి చేసినట్లు సీఐ వివరించారు. గురువారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదివిన వాంకుడోత్ సునీల్ సర్టిఫికెట్లు తీసుకోవ డానికి కళాశాలకు వచ్చాడు. అప్పటికే సమయం మించిపోవడంతో సెల్ఫ్ మేనేజ్‌మెంట్ హాస్టల్ ఎదుట వేచి ఉన్నాడు. గమనించిన ముగ్గురు బైక్ పై వచ్చి సునీల్‌ను బలవంతంగా ఎక్కించుకుని పెగడపల్లి అటవీ ప్రాంతానికి తీసుకు వెళ్లారు. అతడి వద్ద ఉన్న రూ.200లు, సెల్ ఫోన్ లాక్కుని దాడికి పాల్పడ్డారు. అప్పుడే గొర్రెల కాపరి అటు వైపుగా రావడంతో చూసి వారు పారిపోయారు. వెంటనే అక్కడి నుంచి తప్పించుకుని సునీల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. విచారణ చేప ట్టిన కొత్తగూడెం ఎస్సై కుశకుమార్ పెగడపల్లి గ్రామానికి చెందిన మడిపల్లి వినయ్, నర్సంపేట మండలం చంద్రయ్యపల్లికి చెందిన గోపి రఘు, పెరుమాండ్ల బాలాజీలుగా గుర్తించి అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి నగదు, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. మడిపల్లి వినయ్ గతం లో గంజాయి రవాణా కేసులో అరెస్టయి వారం క్రితమే జైలు నుంచి విడుదలయ్యాడు.

కోర్టుకు హాజరు కాని నలుగురికి రిమాండ్

మరిపెడ : కోర్టుకు హాజరు కాని నలుగురికి అరెస్ట్ వారెంట్ జారీ కాగా వారిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పర్చగా 14రోజుల రిమాండ్ విధించి నట్లు ఎస్సై సతీష్‌గౌడ్ తెలిపారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ. మరిపెడకు చెందిన బోర మల్లయ్య, రేఖ సునీత, గుగులోత్ వీరన్న, గుగులోత్ విజయ వివిధ కేసుల్లో కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకుంటున్నారు. వారికి కోర్టు నుంచి నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ కాగా తొర్రూర్ కోర్టులో హాజరు పర్చగా జడ్జీ డి.ధీరజ్ కుమార్ రిమాండ్ విధించారని పేర్కొన్నారు.

చట్ట పరిధిలో ఉన్న విషయాలను ఉల్లంఘిస్తే రిమాండ్‌కు పంపిస్తామని ఆయన హెచ్చరించారు.


మానుకోటలో పట్టపగలే చోరీ

మహబూబాబాద్ రూరల్ : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పట్టపగలే చోరీ జరిగిన సంఘ టన గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లా కేంద్రంలోని మహర్షి విద్యాలయ సమీపంలో నివాసిస్తున్న అంగన్‌వాడీ టీచర్ పిల్లి నీరజ విధి నిర్వహణలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లారు. సాయంత్రం ఇంటికి వచ్చి చూసేసరికి తలుపు తాళం పగలగొట్టి ఉండడాన్ని గమనించి ఆందోళ నకు గురయ్యారు. ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా తలుపులు తొలగించి అందులోని రూ.8వేల నగదు అపహరణకు గురైనట్లు గుర్తించారు. పోలీసులకు సమాచారం తెలియజేయగా సంఘ టన స్థలాన్ని పరిశీలించారు.

ద్విచక్ర వాహనం మాయం..

మహబూబాబాద్ రూరల్ : ద్విచక్రవాహనం చోరీ జరిగిన సంఘటన మహబూబాబాద్ జిల్లా కేం ద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గురువారం చోటు చేసుకుంది. కేసముద్రం మండలానికి చెం దిన బోజనపల్లి కిరణ్ జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఫైనాన్స్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. తన ద్విచక్ర వాహనాన్ని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో పార్కింగ్ చేసి వెళ్లాడు. కొంత సమయం తర్వాత కిరణ్ అక్కడికి వచ్చి చూసేసరికి బైక్ కనిపించకుండా పోయింది. స్థానిక సీసీ కెమెరా పుటేజీల్లో పరిశీలించినప్పటికీ వాహనం ఆచూకీ లేకపోవ డంతో బాధితుడు టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

పురుగుల మందు తాగి వృద్ధురాలి ఆత్మహత్య



కమిలి(ఫైల్)

కురవి : పురుగుల మందు తాగి వృద్ధురాలు ఆత్మ హత్య చేసుకున్న సంఘటన సీరోలు మండలం చింతప ల్లి శివారు పెద్దలాల్ తండా జీపీ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. సీరోలు ఎస్సై నగేష్ కథనం ప్రకారం.. కుమ్మరిబోడు తం డాకు చెందిన బానోత్ కమిలి(70) గుడుంబా మత్తులో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు చెప్పారు. బానోత్ గోబిరియాకు ఇద్దరు భార్యలు ఉన్నారు. మొదటి భార్య బానోత్ కమిలికి గుడుంబా తాగే అలవాటు ఉం ది. ఈ క్రమంలో గురువారం గుడుంబా తాగిన మైకంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆయన వివరించారు. కుమారుడు మోహన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసు కుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

‘సస్పెన్షన్ విచారకరం’

తొర్రూరు : కాంగ్రెస్ పార్టీ కోసం అంకితభావంతో పనిచేసే బహుజన నేతలను పార్టీ నుంచి సస్పెండ్ చేయడం విచారకరమని మాల మహానాడు డివిజన్ అధ్యక్షుడు గొడిశాల నవీన్ అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో మాల మహానాడు సమావేశం నిర్వహించారు.

‘అధికారులను భయపెడుతున్న నాయకులు’

కొత్తగూడ : తమ మాట వినకుంటే బదిలీ చేయిస్తా మని అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు అధికారులను భయపెడుతున్నారని తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగబోయిన రవి ఆరోపిం చారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డారు. ఇప్పటికైనా నిజాయితీగా పని చేసే అధికారు లపై రాజకీయ ఒత్తిళ్లు ఆపాలని కోరారు.

ఎర్రజెండాకు పట్టం కట్టాలి

డోర్నకల్ : స్థానిక సంస్థల ఎన్నికల్లో గొల్లచర్ల గ్రామ స్తులు ఎర్రజెండాకు పట్టం కట్టాలని సీపీఎం నాయ కుడు గందసిరి శ్రీనివాస్ కోరారు. మండలంలో గొల్లచర్లలో గురువారం జరిగిన గ్రామ పార్టీ శాఖ సమావేశంలో బూర్జువా పార్టీల పాలనలో గ్రామా భివృద్ధి కుంటుపడిందని అన్నారు.

ప్రైవేట్ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి

దంతాలపల్లి : మండల కేంద్రంలో ప్రభుత్వ నిబం ధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న సెయింట్ మేరీ ప్రైవేట్ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని తెలంగాణ విద్యార్థి ఉద్యోగ జేఏసీ జిల్లా చైర్మన్ పం తం విజయేందర్ పేర్కొన్నారు. గురువారం మం డల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం ఎదుట ధర్నా చేసి, వినతిపత్రం అందించారు.

జగన్నాథం ఆశయాలు కొనసాగించాలి

తొర్రూరు రూరల్ : పెరుమాండ్ల జగన్నాథం ఆశ యాల సాధనకు అన్నివర్గాల ప్రజలు పాటుపడా లని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు బొల్లం అశోక్, మండల కార్యదర్శి ఎండీ యాకూబ్ కోరారు. గురువారం మండలంలోని గుర్తూరులో సీపీఎం ఆధ్వర్యంలో జగన్నాథం వర్ధంతి పురస్క రించుకొని ఆయన స్తూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

డోర్నకల్ : విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అల వర్చుకోవాలని సీరోలు తహసీల్దార్ పూర్ణచందర్ కోరారు. సీరోలు మండలం మన్నెగూడెం జెడ్పీహె చ్‌ఎస్‌లో గురువారం జరిగిన లీడర్, కెప్టెన్ బ్యాడ్జీల పంపిణీ కార్యక్రమంలో తహసీల్దార్ మాట్లాడుతూ

సంక్షిప్త సమాచారం

విద్యార్థులు చదువుల్లో రాణిస్తూ నాయకత్వ లక్ష ణాలు అలవర్చుకోవాలని కోరారు.

వాహనాల వేలం

గూడూరు : మండల కేంద్రంలోని ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో గురువారం నిర్వహించిన వాహ నాల వేలంలో ప్రభుత్వానికి రూ.9,72,628 ఆదాయం వచ్చినట్లు సీఐ ఎస్.భిక్షపతి తెలిపారు.

వనమహోత్సవం

కేసముద్రం : ఇనుగుర్తి మండలంలోని కోమటిపల్లి ఎంపీపీఎస్‌లో తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ కేసముద్రం రేంజ్ ఆధ్వర్యంలో గురువారం వనమ హోత్సవంలో మొక్కలు నాటారు.

జనసేవే యతిరాజారావు లక్ష్యం..

పెద్దవంగర : జనసేవే లక్ష్యంగా జీవించిన దివంగత నేత మాజీ మంత్రి నెమరుగొమ్ముల యతిరాజారావు అని జెడ్పీ ఫ్లోర్ మాజీ లీడర్ నెమ రుగొమ్ముల ప్రవీణ్ రావు, ప్రదీప్ అన్నారు. గురు వారం మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలో యతిరాజారావు జయంతి నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ

గార్ల : మండలంలోని రాంపురం గ్రామంలో ఎమ్మా ర్పీఎస్ జెండాను సంఘం నాయకులు గురువారం ఆవిష్కరించారు. మండల అధ్యక్షుడు శ్రీనివాస రావు, మురళీ కృష్ణ, భిక్షం, చిరంజీవి, మురళీ, తారక రామారావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఫాగింగ్ చేపట్టాలి

కేసముద్రం : మున్సిపాలిటీ పరిధిలోని విలీన గ్రామాల్లో దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టాలని సీపీఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ డిమాండ్ చేశారు. గురువారం మున్సిపల్ కార్యాల యంలో వార్డు ఆఫీసర్ ప్రభాకర్‌కు ఆ పార్టీ ఆధ్వ ర్యంలో వినతి పత్రం అందజేశారు.

సేవా కార్యక్రమాలకు సహకరించాలి

తొర్రూరు : సామాజిక సేవా కార్యక్రమాలకు స్థానికులు సహకరించాలని లయన్స్ సేవా తరుణి అధ్యక్షురాలు తుమ్మురు శ్రీదేవిరెడ్డి పేర్కొన్నారు. సేవా తరుణి ఆధ్వర్యంలో గురువారం డివిజన్ కేం ద్రంలో హమాలీ కార్మికులకు గొడుగులు పంపిణీ చేశారు. సేవా తరుణి కార్యక్రమాలు సమాజంలో చైతన్యం తీసుకువస్తాయని అన్నారు.

బాలల హక్కుల రక్షణకు పాటుపడాలి

దంతాలపల్లి : బాలల హక్కుల రక్షణకు ప్రతీ ఒక్కరు పాటుపడాలని ఎంఈఓ శ్రీదేవి తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో బాలల సంరక్షణ వాల్ పోస్టర్ ఆవిష్క రించి మాట్లాడారు.

సొంత భవనాలు నిర్మించాలి

మహబూబాబాద్ అర్బన్ : జిల్లా కేంద్రంలోని ఎస్టీ కళాశాల హాస్టల్‌కు సొంత భవనం నిర్మించాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మేక వెంకటే ష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని హస్తినపురం కాల నీలో గల ఎస్టీ కళాశాల హాస్టల్‌ను ఏఐఎస్‌ఎఫ్ నాయకులు గురువారం సందర్శించారు.

విద్యార్థికి నగదు ప్రోత్సాహం



మరిపెడ : మండలంలోని వీరారం ఉన్నత పాఠశా లకు చెందిన విద్యార్థి గోగుల శ్రీకాంత్ పదో తరగ తిలో 525 మార్కులు సాధించగా అదే గ్రామానికి చెందిన కట్కూరి నరేందర్‌రెడ్డి రూ.5వేలు నగదును అందించారు. హెచ్‌ఎం లక్ష్మీనిర్మల, ఉపాధ్యాయు లు తదితరులు పాల్గొన్నారు.


జీవన నైపుణ్యాలపై అవగాహన ఉండాలి

గూడూరు : విద్యార్థులు చదువుతో పాటు జీవన విధానం, నైపుణ్యాలపై అవగాహన కలిగి ఉండా లని వాయిస్ ఫర్ చేంజ్ సంస్థ ఫీల్డ్ కో ఆర్డినేటర్ మంథా రామ్‌భద్ర తెలిపారు. మండలంలోని సీతానగరం గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశా లకు చెందిన 8, 9వ తరగతి విద్యార్థులకు గురు వారం తెలంగాణ గిరిజన అభివృద్ధి సంస్థ వాయిస్ ఫర్ చేంజ్ అనే సంస్థ సహకారంతో నూతన దిశగా ఆలోచనలు అనే అంశంపై శిక్షణ శిబిరం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జీవిత నైపుణ్యాలు, లింగ సమానత్వం, ఆరోగ్యం, మానసిక స్థితి, భవిష్యత్ ప్రణాళికలు, నాయకత్వ లక్షణాలు అనే అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.శ్రీనివాస్, సంస్థ ప్రతినిధులు కె. ఆదిత్య, సాయి హర్షిత్, శివశంకర్ పాల్గొన్నారు.

జంక్షన్ నిర్మాణ స్థలం మార్చాలి

మహబూబాబాద్ : ముత్యాలమ్మ గుడి సెంటర్‌లో జంక్షన్ సుందరీకరణ పనుల కోసం మార్కింగ్ చేశా రని ఆ స్థలాన్ని మార్చాలని బీజేపీ అర్బన్ అధ్య క్షుడు వెన్నమల్ల అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. గురువారం మున్సిపల్ కార్యాలయం ఎదుట బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన చేసి కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు.

ఎరువుల షాపుల్లో ఆకస్మిక తనిఖీ




షాపులో తనిఖీ చేస్తున్న అధికారులు

బయ్యారం: మండలంలోని పలు గ్రామాల్లోని ఎరు వుల షాపుల్లో ఇన్‌చార్జ్ డీఏఓ శ్రీనివాసరావు గురు వారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. బయ్యారం, రామచంద్రాపురం, జగత్‌రావుపేట, గంధంపల్లి–కొత్తపేట గ్రామాల్లోని పలు ఎరువుల షాపుల్లో తనిఖీలు నిర్వహించిన ఆయన రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం ఆయన నిర్వాహకులతో మాట్లాడుతూ.. ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు. కార్య క్రమంలో ఏఓ రాంజీ పాల్గొన్నారు.

ఈ–పాస్‌తోనే ఎరువులు విక్రయించాలి

దంతాలపల్లి : ఈ–పాస్ మిషన్‌తోనే రైతులకు ఎరు వులు విక్రయించాలని మరిపెడ డివిజన్ వ్యవసా యశాఖ సహాయ ఉపసంచాలకులు విజయచంద్ర అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎరువులు కొను గోలు చేసిన ప్రతీ రైతుకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఆదేశాలను అతిక్రమిం చిన వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల వ్యవ సాయ అధికారి వాహిని, ఏఈఓలు దీక్షిత్, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

వెదజల్లే పద్ధతితో అధిక దిగుబడి



వరిపంటను పరిశీలిస్తున్న ఏఓ రామారావు

గార్ల : వెదజల్లే పద్ధతి ద్వారా వరి సాగు చేస్తే పెట్టుబడితో పాటు పంటలో అధిక దిగు బడులు సాధించవచ్చని మం డల వ్యవసాయ అధికారి కావటి రామారావు రైతులకు సూచించారు. గురువారం మండలంలోని పెద్దకిష్టాపురం గ్రామంలో గంగావత్ లక్ష్మణ్ నాయక్ వెదజల్లే పద్ధతిలో సాగు చేసిన వరిపంటలో ఏఓ క్షేత్ర ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఆయన వెదజల్లే పద్ధతి వల్ల కలిగే లాభాలను రైతులకు వివరించారు. నారుమడి, నాటు అవసరం లేకుండా వరి విత్తనాలు పొలంలో వెదజల్లుకోవచ్చని సూచించారు. దీంతో రైతుకు ఎకరాకు 8 వేల వరకు పెట్టుబడి ఆదా అవుతుందని పేర్కొన్నారు. క్షేత్ర ప్రదర్శనలో ఏఈఓ కిరణ్ పాల్గొన్నారు.